ప్రజాశక్తి
ఆదివారం 12 నవంబర్ 2023
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

ఎమ్మెల్యేకు భూ దక్షిణ!

- కుసులవాడలో 7.60 ఎకరాలు ధారాదత్తానికి రంగం సిద్ధం
- పంచాయతీ తీర్మానం లేకుండానే కేటాయింపు
- గతంలో ఇచ్చిన హామీ మేరకే భూ పందేరమనే చర్చ!
- భగ్గుమంటున్న పంచాయతీ ప్రజలు

కుసులవాడలో ఎమ్మెల్యేకు కేటాయించిన స్థలం...

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగరానికి చెందిన ఒక ఎమ్మెల్యేకు ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధిలో 7.60 ఎకరాలు ధారాదత్తం చేయడానికి ప్రయత్నాల పట్ల స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. టిడిపి నుంచి వైసిపిలో చేరిన సందర్భంగా అధికార పార్టీ నుంచి ఆయన కొన్ని హామీలు పొందారని, దీనిలో భాగంగానే ఈ భూ సంతర్పణనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఆ పంచాయతీ ప్రజలు భగ్గుమంటున్నారు. భూ పందారానికి తాము ఒప్పుకోబోమని తేల్చి చెపుతున్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి తరుపున ఎమ్మెల్యేగా గెలిచిన ఒక ఎమ్మెల్యే ఆ తర్వాత వైసిపిలోకి ప్లేటు ఫిరాయించారు. అక్రమాస్తులు, అనుమతుల్లేని వ్యవహారాలపై అధికార పార్టీ తనను వెంటాడుతుందన్న భయాందోళనతో నాటి వైసిపి పెద్దల ద్వారా అధికార పార్టీలో చేరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పెద్దల నుంచి కొన్ని హామీలు పొందినట్లు వార్తలు వెలువడ్డాయి. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో, గతంలో తనకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గడిచిన ఆరు నెలలుగా ఆ ఎమ్మెల్యే ఒత్తిడి తెచ్చి తనకు మధురవాడ వైపు 20 ఎకరాలు కావాలని కోరినట్లు సమాచారం. వైసిపి ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి వైవి.సుబ్బారెడ్డి ద్వారా ప్రభుత్వ పెద్ద వద్ద తన కోరికను చెప్పడంతో అంత కాదని 7.60 ఎకరాలను కుసులవాడ పంచాయతీ పరిధి రేగానిగూడెంలో కేటాయించేందుకు సుముఖత చూపినట్లు ప్రచారం జరుగుతోంది. సర్వే నంబర్ 59లోని ఈ భూమి నీళ్లకుండీలు-పద్మనాభం రోడ్డుకు ఆనుకొని ఉంది. కొందరి ప్రభుత్వ పెద్దల నుంచి వచ్చిన ఒత్తిడి మేరకు భీమిలి ఆర్‌డిఒ ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు పంపగా, ఆయన ఈ పత్రాలను ప్రభుత్వానికి పంపారని సమాచారం. ఎమ్మెల్యేకు చెందిన విద్యా సంస్థల కోసం దీనిని దఖలు చేస్తున్నారు. ఇక్కడ ప్రభుత్వ విలువ ప్రకారం ఎకరా రూ.15 లక్షలు ఉండగా, బహిరంగ మార్కెట్లో రూ.3 కోట్ల వరకూ ఉంది. ప్రభుత్వ ధర కంటే కారు చౌకగా కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు సంబంధించి ఆ పంచాయతీలో ఇప్పటి వరకు ఎటువంటి తీర్మానమూ జరగలేదని పంచాయతీ అధికారులు చెప్తున్నారు. రెవెన్యూ అధికారులే కథంతా నడిపించారు. ఈ పంచాయతీలో బిసిలు, గిరిజనులు, దళితులు అధికంగా ఉన్నారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని దక్షిణగా విశాఖకు చెందిన ఎమ్మెల్యేకు ఇవ్వడానికి రంగం సిద్ధం చేయడం పట్ల వీరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో..

దీపావళి ధరల దందా!

- గతేడాది కంటే 40శాతం పెరుగుదల
- చిల్డ్రన్ ప్యాక్ ఒక్కొక్కటి రూ.1500
- ఫ్యామిలీ ప్యాక్‌లు రూ.3వేల పైమాటే
- ధరల నియంత్రణపై దృష్టిలేని జివిఎంసి, రెవెన్యూ

నగరంలో ఏర్పాటుచేసిన దీపావళి స్టాళ్లు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ ఏడాది దీపావళి ధరలు 'మందు సామగ్రిలా భగ్గు'మన్నాయి. గత ఏడాది కంటే హోల్‌సేల్ లోనే 40 శాతానికి పైగా ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. ఏటా ఇదే పరిస్థితి ఉన్నా కోవిడ్ అనంతరం ఈ ధరలు పెరుగుతూ వస్తున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం ముఖ్యంగా నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు ఈ ధరల నియంత్రణను పూర్తిగా వదిలేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్వచ్ఛ దీపావళి- శుభ దీపావళిగా జరుపుకోవాంటూ ప్రచారాన్ని చేపట్టారు. దీపావళి సామాన్ల రకాలు సుమారు 150 వరకూ ఉంటాయన్నది తెలుస్తోంది. అంతవరకూ బాగానే ఉన్నా ధరలను పెంచుకుంటూ పోతున్న వ్యాపారుల మాటేమిటి. చిల్డ్రన్ ప్యాక్ గత ఏడాది రూ.600లోపే ఉండేది. ఈ ఏడాది రూ.1000 నుంచి రూ.1500 మేర పెరిగింది. ఫ్యామిలీ ప్యాక్‌లు రూ.3వేల పైచిలుకు అమ్ముతున్నారు. విశాఖ నగరంలో సుమారు 440 వరకూ దీపావళి సామగ్రి అమ్మే దుకాణాలకు అధికార యంత్రాంగం అనుమతులను మంజూరు చేసింది. ఎంవిపి కాలనీ ఎఎస్‌రాజా, ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్, అనకాపల్లి ఎన్‌టిఆర్ గ్రౌండ్స్, గాజువాక మైదానంలో ఈ స్టాల్స్ ఏర్పాటయ్యాయి. దీపావళి అనంతరం విపరీతంగా గాలి కాలుష్యం అవుతుందన్నది తెలిసిందే. ఈ మేరకు జివిఎంసి తగిన జాగ్రత్తలు, చర్యలతో ముందుకు సాగుతోంది. వేల సంఖ్యలో మున్సిపల్ కార్మికులను రంగంలోకి ఆదివారం దించింది. 380 మందికి పైగా కార్మికులు నగరమంతటా దీపావళి రోజున పర్యటించి పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వనున్నారు. పర్యావరణహిత (ఎకో-ఫ్రెండ్లీ) పండుగలా జరుపుకోవాలని అధికార యంత్రాంగం పిలుపునిచ్చినా మార్కెట్‌లోకి వస్తున్న మందుగుండు సామగ్రి అంతా పర్యావరణ

మిగతా 2లో..

ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలి

వార్త 7లో..

డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో చిల్డ్రన్ ఫెస్టివల్

వార్త 2లో..

హెటిరో మాటలకు మురిసిపోతే ముప్పే!

వార్త 8లో..

ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి

వార్త 5లో..

'టూరిజం' సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ప్రాంతంలోని కాంట్రాక్ట్ మ్యాన్‌పవర్, డైలీవేజ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరేజ్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, టూరిజం భవనాలకు మరమ్మత్తులు నిర్వహించాలని, ఏజెన్సీ కార్మికులకు బస్ పాస్, ఏజన్సీ అలవెన్స్, వాషింగ్ అలవెన్స్ పెంచాలని, యూనిఫాం ఇవ్వాలని, టూరిజం యూనిట్‌లతో ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

నాతయ్యపాలెం / గంభీరం / దేశపాత్రునిపాలెం
శివకాశి అయ్యన్ బాణాసంచా షోరూమ్
శీలానగర్: NH-5, మార్బుల్ షాప్ ఎదురుగా, నాతయ్యపాలెం, BHPV పోస్ట్, విశాఖపట్నం
గంభీరం: పైడా కాలేజ ఎదురుగా, శశి కాలేజ రోడ్, గంభీరం, విశాఖపట్నం
దేశపాత్రునిపాలెం: పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా
అయ్యన్ గ్రీన్ క్రాకర్స్ అమ్మబడును
AYYAN'S GREEN CRACKERS AVAILABLE
❖COMPANY FRESH ITEM ❖GENUINE RATES
BUNNY BRAND FANCY FIREWORKS
SIVAKASI'S Ayyan'S FIRE WORKS
For Rates Visit: www.vizagayyan.in
NH-5, Opp. Marble Shop, Natayyapalem, SHEELANAGAR, Vizag -12.
Opp. Pydah College, Sasi College Road, GAMBHIRAM, Vizag.
Paravada Mandalam, DESAPATRUNIPALEM, Anakapalli Dist.

మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యేకు భూ 'దక్షిణ'!

చేస్తున్నారు.

అందరి కళ్లూ ఆనందపురం మండలంపై...

విశాఖకు అతి సమీపంలో ఉన్న ఆనందపురం మండలంపై పెద్దల కన్ను పడింది. కుసులవాడ పంచాయతీ పరిధిలో 1970 దశకంలో 40 మంది పేదలకు సర్వే నెంబరు 98/108లో 43 ఎకరాలను ప్రభుత్వం అప్పట్లో పంపిణీ చేసింది. ల్యాండ్ పూలింగ్ పేరుతో వైసిపి ప్రభుత్వం ఈ భూములను లాగేసుకోవాలని చూస్తోంది. వైసిపి రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి బంధువులకు ప్రయివేట్ యూనివర్సిటీ కోసం ఇదే మండలం తర్లువాడ గ్రామంలో సుమారు 60 ఎకరాల వరకూ కొండ ప్రాంతం ఇచ్చేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అంతకుముందు గ్రేహౌండ్స్‌కు ప్రభుత్వం సుమారు 300 ఎకరాలను జగన్నాథపురం పంచాయతీ పరిధిలో కేటాయించింది. కుసులవాడకు అతి సమీపంలో ఈ భూములు ఉన్నాయి. విశాఖను పరిపాలనా రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాక ఆనందపురం గ్రామీణ ప్రాంతంలో కబ్జాలు పెరిగినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా, స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

దీపావళి ధరల దందా!

నిబంధనలను బేఖాతరు చేసే వస్తుందన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. జిల్లా అగ్నిమాపక అధికారులు, జివిఎంసి ఫైర్ అధికారులు తగిన బందోబస్తుతో ఉన్నారు.

పుట్టగొడుగుల్లా క్రాకర్ స్టాల్స్, ట్రేడర్లు..

ఎక్కడికక్కడ క్రాకర్ స్టాల్స్ ఇప్పటికే దర్శనమిస్తున్నాయి. ధరలను చూసి జనం కాస్త వెనకడుగు వేస్తున్నప్పటికీ ఆది, సోమవారం ఎగబడి కొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు సైతం వరుసగా మూడు రోజులు శని, ఆది, సోమవారాల్లో శెలవులు లభించాయి. ఆది, సోమ ఈ రెండింటిలో ఏ రోజు దీపావళి అనే సందిగ్ధంలో కూడా జనం ఉన్నారు. దీంతో రెండు రోజులూ వేడుక చేసుకునే అవకాశం ఉంది. ధరలు పెరిగినా పండగ సరదాలో ఇవేమీ పట్టించుకోరనే నమ్మకంతో ట్రేడర్లంతా ఎవరికి నచ్చిన ధరలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా జిల్లా అధికార యంత్రాంగానికి చీమకుట్టినట్టయినా లేదు. ఏటా రూ.కోట్లలోనే విశాఖ నగరంలో మందుగుండు పేల్చుతున్నారు. ఒకే రోజు అనేక మైక్రాన్‌ల కార్బోమోనోక్సైడ్ విడుదలై పర్యావరణానికి తీవ్ర విఘాతంగా మారుతోంది. అంతేగాక అధికారంలో ఎవరుంటే వారిదే ఈ దందా అంతాను. నేతల గుప్పెట్లోనే క్రాకర్స్ అసోసియేషన్‌లుంటాయి. విశాఖలో అందుకేమీ తీసిపోవడం లేదు. లైసెన్సుల ఇప్పించేసి దందా చేయడంలో అధికార పార్టీ నేతలది అందెవేసిన చెయ్యిగా ఉంది. 'తిలాపాపం తలాపిడికెడు' అన్న రీతిలో అధికారులకు చేతులు తడుస్తుంటాయి. ఏటా సాగే తతంగమే. పండగంటే ఇదే కదా! అనేవారూ లేకపోలేదు.

ఆడియో సక్సెస్ మీట్‌లో మాట్లాడుతున్న బివి.రామ్

'చంద్రబాబు ప్రధానమంత్రి కావాలి'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబును దేశ ప్రధానిగా ప్రజలు చూడాలని ఆకాంక్షిస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ అన్నారు. తెలుగు శక్తి ఇటీవల విడుదల చేసిన "తెలుగువీరలేవరా - బాబు కోసం కదలిరా" ఆడియో సక్సెస్ మీట్‌ను నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో రాజకీయ అనుభవం, తిరుగులేని ప్రజాదరణ కలిగిన చంద్రబాబు అవసరం ఆంధ్రప్రదేశ్ కన్నా దేశానికి ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలన అధ్వానంగా ఉందని, రాబోయే ఎన్నికలలో గెలుపుపై నమ్మకం లేక రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటూ థర్డ్ పార్టీ చేయాల్సిన ప్రచారాన్ని ఆ పార్టీకి చెందిన నాయకులే చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 30 వేల మంది మహిళలు అదృశ్యం అయినందుకా? మద్య నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తామని చెప్పి మాట తప్పినందుకా, రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారులకు కనీసం మరమ్మత్తులు చేయనందుకా, ఒక్క ఉద్యోగం కూడా కల్పించనందుకా, ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కావాలి అని రామ్ ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సామాజిక బస్సు యాత్రకు ప్రజాస్పందన కరువైందన్నారు.

జనసేన వైద్య విభాగం చైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం కూటమి 175 స్థానాల్లోనూ విజయం సాధిస్తుందన్నారు. సామాజిక సేవకులు పాలూరు శేషమాంబ మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం నింపేందుకు నిరంతరం శ్రమిస్తున్న బివి.రామ్ నేరుగా రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ అరాచక పాలన కొనసాగిస్తున్న వైసిపికి ప్రజల నుంచి ఓట్లను అడిగే నైతిక హక్కు లేదన్నారు. సమావేశం అనంతరం టపాసులు కాల్చి నరకాసురుడు పోవాలి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రావాలని నినదించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి దొరబాబు, శతపతి మంగాదేవి, పి.వసంతరావు, ఎవిఎల్.నరసింహారావు, సత్యం పాల్గొన్నారు.

డిసెంబర్ 14,15,16న చిల్డ్రన్ ఫెస్టివల్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ బాలోత్సవం ఆధ్వర్యాన డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో నిర్వహించే మెగా చిల్డ్రన్ ఫెస్టివల్‌కు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశాఖ బాలోత్సవం ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, లయన్ డాక్టర్ ఎన్ఎన్‌వి.దుర్గాప్రసాదరావు, అధ్యక్షులు పి.రఘు, ప్రధాన కార్యదర్శి జిఎస్.రాజేశ్వరరావు, గౌరవ సలహాదారులు రోటరీ గవర్నర్ డిఎం.రావు, నరవ ప్రకాశరావు, ఉపాధ్యక్షులు కె.రమాప్రభ, దండు నాగేశ్వరరావు, మోదంబికా దేవి, ఎల్లాజీ, పరశురాం, బుజ్జి పాల్గొని విశాఖ బాలోత్సవం వివరాలను వెల్లడించారు. పిల్లల్లో సృజనాత్మకతను, జ్ఞానతృష్ణను, సామాజిక చైతన్యాన్ని, దేశ భక్తిని, విశాల భావాలను ప్రోత్సహించడం విశాఖ బాలోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. అందుకు అనుగుణంగానే 16 సాంస్కృతిక, 41 వైజ్ఞానిక ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 8 వేల మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఉత్సాహంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి అన్ని విధాలా సహాయసహకారాలు అందించాలని కోరారు. కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను బాలోత్సవానికి ప్రోత్సహించి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అష్రాఫ్, సంతోష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విశాఖ బాలోత్సవ ఆహ్వాన సంఘం ప్రతినిధులు

ఖాతాదారులకు రెప్కో బ్యాంక్ దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : దీపావళి సందర్భంగా రెప్కో బ్యాంక్ తమ ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలియజేసింది. తమ ఖాతాదారుల కోసం ప్రస్తుతం అమలులో ఉన్న ప్రత్యేక డిపాజిట్ పథకాలు రెప్కో400తో పాటు చిన్నారుల కోసం ప్రవేశ పెట్టిన 3-5 సంవత్సరాల వ్యవధి గల పథకాలలో మదుపుచేసి అత్యధిక వడ్డీ పొందగలరని బ్యాంక్ చీఫ్ మేనేజర్ జె.రిషి తెలిపారు. మరిన్ని వివరాలకు 0891-2702641, 9490737965 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కో-క్రియేటివ్ కార్నర్ ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఏయూలోని నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కో క్రియేటివ్ కార్నర్‌ను వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి శనివారం ప్రారంభించారు. జాతీయ విద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటువంటి ప్రాముఖ్యత కలిగిన రోజున ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రథమ విద్య శాఖ మంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం అజాద్ సేవలను కొనియాడారు. నాస్కామ్ సిఇఇ 50 అంకుర సంస్థలను ప్రోత్సహించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సిఇఒ టి.అనీల్‌కుమార్, ఏయూ ఆ హబ్ సిఇఒ రవి ఈశ్వరప్పు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVL JUDGE AT GAJUWAKA
I.P.No. 11 / 2023

Between:
Pothuluri Nooka Raju ... Petitioner
And:
Lanka Arun Kumar and 32 others ... Respondents

GENERAL NOTICE

The public in general are hereby informed that the above named petitoner filed the above Insolvency Petition to declare him as an insolvent and the said matter stands posted to **04-12-2023**. The General public is hereby informed that if any one having objections in the above matter, please appear before the Honourable Court on **04-12-2023 at about 10-30 A.M.** and intimate the objections, failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Court)
KANDREGULA LEELA HARI PRASAD
Advocate,
Gajuwaka,
Cell : 8143272790
Visakhapatnam
Dt. 11-11-2023

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.188/2022

Between:
Sri Pedamallu Rama Rao...Plaintiff
And:
Sri Vuppala Chinna Venkata Ramana & others ...Defendants

SUMMONS

To,
D-2:Sri Vuppala Ramesh Babu, S/o. Chinna Venkata Ramana, Hindu, R/at D.No.10-45-11/13, SabbiVedhi, Krishna Sai Vihara Apartment-2, Thagarapuvalasa, Bheemunipatnam Mandal, Visakhapatnam District-531162.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you and the matter stands posted to **20-11-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-11-2023** at **10:30 A.M** in the above Courtto answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
RAVI SEKHAR NOTLA,
Advocate
Visakhapatnam.
Cell: 8309144042

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 371/2022 in O.S.188/2022

Between:
Sri Pedamallu Rama Rao ...Petitioner/Plaintiff
And:
Sri Vuppala Chinna Venkata Ramana & others ...Respondents/Defendants

NOTICE

To,
R-2:Sri Vuppala Ramesh Babu, S/o. Chinna Venkata Ramana, Hindu, R/at D.No.10-45-11/13, SabbiVedhi, Krishna Sai Vihara Apartment-2, Thagarapuvalasa, Bheemunipatnam Mandal, Visakhapatnam District-531162.

Please take notice that the above-named petitioner/plaintiff has instituted the above I.A. against you and the matter stands posted to **20-11-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-11-2023 at 10:30 A.M** in the above Courtto answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
RAVI SEKHAR NOTLA,
Advocate
Visakhapatnam.
Cell: 8309144042

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, - CUM – IV ADDITIONAL DISTRICT JUDGE (SC, ST COURT) AT VIZIANAGARAM.
M.O.P. No. 70/2023

Between: **Azeezur Rahiman** --Petitioner
And: **Killo Anand and another** --Respondents

To,
R-1 Killo Anand, S/o Goppanna, aged 25 years, Hindu, Driver of Motor cycle bearing No.AP-31-EH-4143, Residing at Gattharajalleda, Korrai Post, Tumbiriguada, Visakhapatnam District
R-2 K. Sasidhar, S/o. Bibisen, aged 30years, Hindu, Owner of Motor cycle bearing No. AP-31-EH-4143, Residing at door No: 7-34, Korrye Panchayat, Aruku,Jakaraguda, Visakhapatnam District.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **12-12-2023** for notice to the respondents 1 & 2. You should appear in person or through an advocate **at 10-30 AM** on the above said date in the above court.
If you not appear on the said date the above matter will be decided exparte.

P.A.N. RAJU
Advocate,
Vizianagaram.

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL -CUM- III ADDITIONAL DISTRICT JUDGE (FAMILY COURT) AT VIZIANAGARAM
M.O.P. 193/2023

Between: **Mandali Sankara Rao** --Petitioner
And: **Seelavalasa Ramulappadu and others** --Respondents

To,
R-2: Sngupuram Devi, D/o Satyanarayana Hindu, Aged 22 years, Owner of Motor Cycle Bearing No. AP 31 CD 8578, Residing at Door No. 9-9-56, Mashid, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **14-11-2023** for notice to the 2nd respondent. You should appear in person or through an advocate **at 10-30 AM** on the above said date in the above court.
If you not appear on the said date the above matter will be decided exparte.

P.A.N. RAJU
Advocate,
Vizianagaram.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT AMADALAVALASA.
IA 202/2019 in OS 85/2006
IN AS 66/2013

Between: **Modalavalasa Kasi Viswanadham** --Petitioner/Plaintiff
And: **Modalavalasa Jaganmohana Rao & others** --Respondents/Defendents

To, **R-1 Modalavalasa Jaganmohana Rao,** S/o.Late Kurmanayakulu, aged 39 years, Hindu, working as Reserve Sub-Inspector of Police, residing at Police quarters, Cantonment, Visakhapatanam. District.

పిటిషనరు పై కోర్ట్ లో పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషను దాఖలు చేసియున్నారు సదరు పిటిషనులో మీరు 1వ రెస్పాండెంట్స్/ప్రతివాది అయినందున కోర్ట్ వారు మీ యొక్క హాజరు నిమిత్తం **తే. 16-11-2023 దీ కు** శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసు ను వాయిదా వేసినారు కావున పై తేది నాడు **ఉదయం 10-30 గం॥ కు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయం గాని వకీలు ద్వార గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించడమగునని ఇందుములంగా తెలియపరచడమైనది.

పైడి అనంతరావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9346034649.

ముంగిట్లో ఎన్నికలు..మొక్కుబడి పనులు!

- పెద్ద చెరువు సుందరీకరణ పనులు తీరిది
- ఫిర్యాదు చేస్తే పూడికతీతతోనే సరి

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటోవార్డు చిట్టివలస, చిల్లపేట పెద్ద చెరువు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దుర్వాసన వస్తోందని స్థానికులు, పరిసర ప్రాంత ప్రజలు ఫిర్యాదుచేసిన ప్రతిసారీ జివిఎంసి జోనల్‌అధికారులు చెరువును సందర్శించడం, యంత్రాలతో పూడికతీత పనులు చేపట్టడం షరా మామూలుగానే సాగుతోంది. తాజాగా అదేమాదిరి ఫిర్యాదు అందడంతో ఇటీవలే పూడికతీత పనులు మొదలెట్టారు.

నాడు పంటలు...నేడు ప్లాట్లు...

36ఎకరాల చెరువు గర్భం, 94 ఎకరాల ఆయకట్టు ఉన్న పెద్దచెరువు కింద ఒకప్పుడు 26 ఎకరాల్లో వరి, 8 ఎకరాల్లో కొబ్బరి, మరో 8 ఎకరాల్లో సరుగుడు సాగుచేసే వారమని రైతులు అంటున్నారు. ప్రస్తుతం నాలుగు ఎకరాల విస్తీర్ణంలోనే నీరు నిల్వ ఉందని చెబుతున్నారు. పెద్దచెరువు ఆయకట్టులో పంటల స్థానంలో నేడు ప్లాట్లు ఏర్పడి, బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. చెరువుకు ఉన్న మూడు మదుముల్లో రెండింటిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు మూసేశారన్న విమర్శలున్నాయి. దీంతో చెరువులోని నీరు బయటకు వెళ్లే వీలులేకపోవడంతో నెలల తరబడి మురిగిపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు అంటున్నారు. అటు సంగివలస మొదలు చిట్టివలస, తగరపువలస చుట్టు పక్కల ప్రాంతాల్లో ఇబ్బడిముబ్బడిగా వెలసిన భవనాల్లోంచి వాడుక నీరు కాలువల ద్వారా చెరువులో చేరిపోయి, నిల్వ ఉండడంతో దుర్వాసన సమస్య మరింత తీవ్రంగా ఉందని స్థానికులు అంటున్నారు.

శిలాఫలకాలకే పరిమితమైన సుందరీకరణ

36 ఎకరాలు ఉండాల్సిన చెరువు గర్భం విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయినా దాన్ని పట్టించుకోని పాలకులు, అధికారులు సుందరీకరణ అంటూ హడావిడి చేయడం పరిపాటిగా మారింది. హైదరాబాద్ ట్యాంక్‌బంక్ తరహాలో అభివృద్ధి చేస్తామని టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రెండు హామీలిచ్చి, నిధులు మంజూరుచేసి, శంకుస్థాపనలు చేసినా, పనుల్లో ఆశించిన పురోగతి మాత్రం లేదనే చెప్పాలి. టిడిపి హయాంలో రూ.1.98కోట్ల నిధులు మంజూరైతే, అప్పటిమంత్రి గంటా శ్రీనివాసరావు 2018 డిసెంబర్ ఒకటినన శంకుస్థాపన చేశారు.చెరువు అభివృద్ధి అంటూ

సుందరీకరణ చేస్తామన్న చిట్టివలస.చిల్ల పేట పెద్ద చెరువు

చిట్టివలస చిల్ల పేట పెద్దచెరువు వద్ద పూడిక తీత పనులు

హడావిడి చేసినా పనులు జరగలేదు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.6.50కోట్లతో పునరుద్ధరణ పనులు పేరిట స్థానిక ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు 2023 జూలై ఒకటిన శిలాఫలకం వేశారు. ఈసారి చెరువు గట్టు పటిష్టం చేసే పనులు చేపట్టినా, మిగతా పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. తర్వాత పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది.

పూడికతీతలు సుందరీకరణలో భాగమేనా?

అభివృద్ధి, సుందరీకరణ పనులు నిలిచిపోవడంతో దుర్వాసన భరించలేని ప్రజలు ఫిర్యాదు చేస్తే చెరువులో పూడికతీత పనులు చేపడుతున్నారు. అయితే ఇది సుందరీకరణ పనుల్లో భాగమేనా? లేక, ప్రజల ఘోష భరించలేక పనులు చేస్తున్నారా? అనేదానిపై స్పష్టత లేదు.పూడికతీత పనులు తాత్కాలికమే అయితే, పెద్దచెరువు సుందరీకరణ పనులు ఎపుడు పూర్తిచేస్తారో అధికారులు, నేతలు చెప్పాలి.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డు మృతి

ప్రజాశక్తి -తగరపువలస: 16వ నంబర్ జాతీయ రహదారిలో ట్రాఫిక్ పోలీస్ చెక్‌పోస్టు సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు దుర్మరణం పాలయ్యాడు. భీమిలి ఎస్ఐ హరీష్ కథనం ప్రకారం.. స్థానిక కొండపేటకు చెందిన ఊడికల పైడిరాజు (62) గొస్తనీ పక్కన ఉన్న ఓ ప్రైవేట్ రెస్టారెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. శుక్ర వారం రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో డ్యూటీకి వెళ్లేందుకు హైవే వద్ద రోడ్డు దాటుతుండగా విశాఖ నుంచి విజయనగరం వైపు అతి వేగంగా వెళ్తున్న మోటారు బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయమైన పైడిరాజును వేరే వాహనంలో రెస్టారెంట్ సిబ్బంది ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీష్ తెలిపారు.

మద్యం లారీ బోల్తా

-బాటిళ్లను లూటీ చేసిన మందుబాబులు

రోడ్డుపై బోల్తా పడిన మద్యం బాటిళ్ల లారీ

ప్రజాశక్తి -మధురవాడ: జాతీయ రహదారిపై కొమ్మాది కూడలి వద్ద శనివారం బస్‌ను తప్పించిబోయి మద్యం లారీ అదుపు తప్పి బోల్తా పడింది. వివరాలివి. ఆనందపురం వైపు నుంచి నగరానికి వస్తున్న మద్యం లారీ కొమ్మాది కూడలి వద్ద అడివైపు నుంచి వస్తున్న బస్సును తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే బోల్తా పడిన లారీ నుంచి మద్యం బాటిళు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. దీన్ని గమనించిన స్థానికులు కొందరు మద్యం బాటిళ్లను లూటీ చేసి, దొరికిన వాటిని దొరికనట్లే పట్టుకుపోయారు. సమాచారం తెలుసుకున్న పిఎం పాలెం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని, వారిని నియంత్రించారు. ట్రాఫిక్‌ను గాడీలో పెట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గీతంలో పిహెచ్‌డి ప్రవేశాలకు 2లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో 2023-24 విద్యా సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గీతం రీసెర్చి అండ్ కన్సల్టెన్సీ డైరక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణిపప్పు శనివారం ప్రకటనలో తెలిపారు. గీతం వర్సిటీలో ఇంజినీరింగ్, సైన్స్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్, లా, పబ్లిక్ పాలసీ, సామాజిక శాస్త్ర విభాగాలలో ఫుల్‌టైమ్ పిహెచ్‌డిల్లో ప్రవేశాలకు రీసెర్చి ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్‌సెట్)ను నిర్వహిస్తామన్నారు. ప్రవేశ పరీక్షలో మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్యూలను నిర్వహించి అర్హులకు ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని డిసెంబర్ 2వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

అర్హులకు ఎంవివిఎస్.మూర్తి రీసెర్చి ఫెలోషిప్

గీతం పిహెచ్‌డిలో ప్రవేశాలు పొందిన వారిలో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి వారికి నెలకు రూ.40 వేల చొప్పున ఎంవివిఎస్. మూర్తి ఎక్సలెన్స్ రీసెర్చి ఫెలోషిప్‌ను, అలాగే గీతం జూనియర్ ఫెలోషిప్‌గా రూ.25వేలను అందజేస్తామని తెలిపారు.

అనాథ బాలలకు నిత్యావసరాలు

ప్రజాశక్తి- ములగాడ : జివిఎంసి 40వ వార్డు ఎకెసి కాలనీ, రాజీవ్ కాలనీలోని జీసస్ కంఫర్ట్ హోంలోని అనాథ బాలలకు పిరిమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవాన్ పితామహ పత్రీజీ అవతరణ మహోత్సవం సందర్భంగా శనివారం వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు శివగణేష్, డాక్టర్ భాగ్య, సత్యనారాయణ రెడ్డి, పద్మ, భాను సన్‌రైజ్ వ్యవస్థాపకులు ఈశ్వరరావు, భాను పర్యవేక్షణలో నిత్యావసర వస్తువులు అందజేసారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వరపల మహేష్, నేతలు ఆడారి హరీష్, బాలప్రసాదు, గంగరాజు, కిషోర్, పండు, నూకరాజు, రమేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

డివిజన్‌లో 34 బాణసంచా దుకాణాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం: డివిజన్ పరిధిలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలలో శని, ఆదివారాలలోబాణసంచా అమ్మకాలకు పోలీసు అగ్నిమాపక శాఖల సిబ్బంది 34 దుకాణాలకు అనుమతులు ఇచ్చారు. భీమిలిలో శాఖా గ్రంథాలయం ఎదురుగా నాలుగు, తగరపువలసలో శివాలయం ఎదురుగా విశాలమైన మైదానంలో 23 దుకాణాలు, ఆనందపురంలో ఆరు, పద్మనాభంలో ఒక దుకాణానికి అనుమతి ఇచ్చారు. దుకాణాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసిఐ రమేష్ స్పష్టం చేశారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -గాజువాక: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 105 వార్షికోత్సవాన్ని అగనంపూడి బ్రాంచిలో నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ ఎన్ శ్యాంప్రసాద్, ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కేక్ కట్ చేసి ఖాతాదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఎం మాట్లాడుతూ, ఖాతాదారుల సహాయ సహకారాలతో యూనియన్ బ్యాంక్ ప్రగతి పథంలో నడుస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 8019 బ్రాంచ్‌లు, 12,808 ఎటిఎం కేంద్రాలు ఉన్నాయన్నారు. అగనంపూడి బ్రాంచ్‌లో 12వేల మంది ఖాతాదారులు, రూ. 103.50 కోట్ల వార్షిక టర్నోవర్‌తో, రూ.53కోట్ల డిపాజిట్లు, రూ.50కోట్లు రుణాల మంజూరుతో విజయవంతంగా నడుస్తోందన్నారు. భవిష్యత్‌లో ఇదే సహకారాన్ని వినియోగదారులు అందించాలని కోరారు. ఎడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న బ్యాంకు యంత్రాంగానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

కేకు కట్ చేస్తున్న బిఎం, ఎడిసి చైర్మన్

బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ బి సుదర్శనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అగనంపూడి హార్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు,కసిపల్లి శ్రీనివాసరావు, లీలాకుమారి, శ్రీదేవి, జలావతి, బ్యాంక్ అధికారులు ఎం శ్రీనివాసరావు, కె.జానకి, డి హర్షిత, జె ఉష, డివివి ప్రసాద్ పాల్గొన్నారు.

అన్నసమారాధనకు వితరణ

ప్రజాశక్తి- సీతమ్మధార : తాటిచెట్లపాలెం పోర్టు హాస్పిటల్ ఎదురుగా అయ్యప్పదీక్ష స్వాముల భిక్షకు ఎరుమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవా ట్రస్ట్‌కు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు వితరణ అందజేశారు. ట్రస్టులోని స్వాములందరికీ రెండు రోజుల అన్న సమారాధనకు సరిపడా మొత్తాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు స్వయంగా వడ్డించి, ఫలదానం చేశారు. అన్నసమారాధనకు చేయూతనిచ్చిన కెకె.రాజుకు ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి -పద్మనాభం: మండల కేంద్రమైన పద్మనాభంలోని కుంతీమాధవస్వామి ఆలయంలో నిర్వహించిన పవిత్రోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. ఈనెల 8న ప్రారంభమై, భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా శనివారం కుంతీమాధవస్వామి ఉత్సవ విగ్రహాలకు వార్షిక కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలోఎంపిపి రాంబాబు, పద్మనాభం సర్పంచ్ పాప, నాయకులు సత్యనారాయణ, పద్దు పద్మనాభం, ఎంపిటిసి లక్ష్మి పాల్గొన్నారు

ప్రజాగాయకుడు దేవిశ్రీ పాటల పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : ద్వారకానగర్, పౌర గ్రంథాలయంలో శనివారం ప్రజాగాయకుడు, కవి మజ్జి దేవిశ్రీ పాటల పుస్తకాన్ని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జానపదాన్ని, వ్యవహారికభాష ఔన్నత్యాన్ని ప్రజా బాహుళ్యానికి వంగపండుతో కలసి, తర్వాత కూడా కూడ కొనసాగిస్తున్న దేవిశ్రీ ఉత్తరాంధ్ర గద్దర్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ సామాజిక సమస్యలు, పర్యావరణ పరిరక్షణపై దేవిశ్రీ రాసి, పాడిన పాటలు తెలుగు ఉన్నంత కాలం ప్రజాబాహుళ్యంలో ఉంటాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ చందు సుబ్బారావు మాట్లాడుతూ దేవిశ్రీ పాటల్లో ఉత్తరాంధ్ర యాస, భాష తొణికిసలాడు తొందన్నారు. జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మారెడ్డి శివశంకర్ మాట్లాడుతూ విశాఖ సభలో ఉత్తరాంధ్రపై దేవిశ్రీ పాడిన పాటను జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభినందించిన అరుదైన ఘటన గుర్తు చేశారు. డాక్టర్ డి.వి.సూర్యారావు పుస్తకసమీక్ష చేశారు. కార్యక్రమంలో పర్యావరణ కళామండలి ప్రధాన కార్యదర్శి రౌతు.గోపి, న్యాయవాది వజ్జపర్తి శ్రీనువాసు, గంట్ల శ్రీనుబాబు, పంచకర్ల.సందీప్ బాబు, ఆచార్య అయ్యగారి సీతారత్నం, ప్రొఫెసర్ సూరప్పుడు, వెంకటపతిరాజు, అడారి కిషోర్‌కుమార్, ప్రజావాగ్గేయకారుడు అతవ ఉదయభాస్కర్, ఆకుల అప్పలసూరినాయుడు, షణ్ముఖరావు, మాకినీడి మణికంఠస్వామి, గోపినాయుడు, కన్నారావు, పి.చంటిబాబు, .విమల్ పాల్గొన్నారు. అనంతరం దేవిశ్రీని తల్లిదండ్రులను సత్కరించారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను.

అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన

-: విలేకరులు కావలసిన ప్రాంతాలు :-

అగనంపూడి, కూర్మన్నపాలెం, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, అల్లిపురం, సాగర్‌నగర్, డాబాగార్డెన్స్, మద్దిలపాలెం, సిరిపురం, ఎ.యు., క్రైం రిపోర్టర్, జిల్లా పరిషత్, రాంపురం, ఎన్‌ఎడి జంక్షన్, కంచరపాలెం, పెదగంట్యాడ, అనకాపల్లి రూరల్

ఇంటర్యూ : తేది 14-11-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 94900 99125, 94915 70765

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

దోబీఖానా స్థలంలో అధికారుల హడావిడి

- స్వాధీనపరుచుకునేందుకు విఫలయత్నం.. అడ్డుకున్న రజకులు
- కోర్టు ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారని రజక సంఘాల ఆవేదన

ప్రజాశక్తి - గాజువాక : కోర్టు ఇంజిక్షన్ ఉత్తర్వులు ఉన్నప్పటికీ, గాజువాక జివిఎంసి జోన్ టౌన్‌ప్లానింగ్ అధికారులు దోభీఖానాలోకి దౌర్జన్యంగా చొరబడి ఖాళీ చేయాలని చూస్తున్నారని రజకులు ఆందోళన చెందుతున్నారు. శనివారం దోభీఖానా స్థలంలోకి వచ్చి హడావిడి చేయడంతో శ్రీ దుర్గా దేవి రజకుల సంక్షేమ సంఘం నేతలు మతం రాములు, నానాజీ అడ్డుకోవడంతో వెనుదిరిగారు. దీనికి సంబంధించిన వివరాలివి.

దోబీఖానా స్థలంలో తిరుగుతున్న జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు

గాజువాకలో సర్వే నెంబరు 8/2లో 26 సెంట్లు స్థలంలో శ్రీ దుర్గాదేవి రజకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దోభీఖానా నిర్మించారు. అప్పట్లో స్థానికులు కొందరు ఈ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే, 2005, 2021లో సంఘం ఆధ్వర్యంలో కోర్టుకు వెళ్ళగా, దీనిపై బలవంతపు చర్యలు చేపట్టొద్దని కోర్టు ఆదేశాలిచ్చింది. కొన్నాళ్ల తర్వాత జివిఎంసి అధికారులు మళ్లీ ఇబ్బందులు పెట్టడంతో 2023లో మరోమారు కోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఇంజిక్షన్ ఉత్తర్వులు అమలులో ఉన్నాయని రజకసంఘం నేతలు అంటున్నారు.

జోనల్ కమిషనర్ హడావిడి ఎక్కువ : రజకుల ఆరోపణ

దీనిపై రజక సంఘం సభ్యులు మతం రాములు, నానాజీ మాట్లాడుతూ దోభీఖానా స్థలాన్ని కబ్జా చేయాలని కొంతమంది స్థానికులు ఎప్పటినుండో ప్రయత్నాలు చేస్తున్నారని, దానికి జోనల్ కమిషనర్ సింహాచలం వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ బలవంతపు చర్యలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జోనల్ కమిషనర్ సింహాచలం వివరణ.

దీనిపై జెడ్‌సి సింహాచలం వివరణ ఇస్తూ, తాను ఎవరికి వత్తాసు పలకడం లేదని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ దోభీఖానా ఖాళీ చేస్తున్నామన్నారు. కోర్టు ఇంజిక్షన్ ఆర్డర్ తనకు ఎవరూ సమర్పించలేదన్నారు.

ఓటు నమోదుపై విస్తృత ప్రచారం

ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ : 18ఏళ్లు నిండి అర్హులైన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచించారు. శనివారం 10, 12 వార్డుల్లో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ, వార్డు టిడిపి ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఓటు నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ, కొత్తగా ఓటు నమోదుతోపాటు ఇప్పటికే ఓటు హక్కున్నవారు జాబితాలో పేరు ఉందో లేదో సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, మూది అప్పారావు, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కాలేజీ యాజమాన్యం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆంధ్ర యూనివర్సిటీ డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని బీపీ కల్లాలు గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డి. అప్పలరాజు తెలిపారు.బిఎస్‌సి కెమిస్ట్రీ విభాగంలో చిల్ల పద్మావతి 9.33, పి సుకన్య 9.3, బిఎస్‌సి కంప్యూటర్ విభాగంలో ఎల్.భువనచంద్ర 8.9 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలోకళాశాల డైరెక్టర్ బి రామకృష్ణ, ప్రిన్సిపల్ అప్పలరాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.విద్యా నైపుణ్యాలతోఉన్నత ఉద్యోగావకాశాలను పొందాలని డైరెక్టర్ రామకృష్ణ ఆకాంక్షించారు.అధ్యాపకులు బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

400మందికి బాణసంచా పంపిణీ

బాణసంచా అందజేస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

ప్రజాశక్తి- సీతమ్మధార: జివిఎంసి 46 వార్డు పరిధిలోని వైసిపి కార్యకర్తలకు, సచివాలయ సిబ్బందికి, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఆర్‌పిలు, వార్డు వాలంటీర్లకు దీపావళీ పండగ సందర్భంగా 400మందికి బాణసంచా సామగ్రిని జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుపరిపాలన అందిస్తున్న సిఎం జగన్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. అభివృద్ధి బాటలో పురోగమిస్తున్న ఆంధ్రాలో ప్రజలంతా సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలని, ముఖ్యమంత్రి జగన్‌కు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజుకు ప్రజల ఆదరణ, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, కె.చిన్న, వార్డు సిఒ వరలక్ష్మి పాల్గొన్నారు.

దళితుల అధీనంలోని భూఆక్రమణపై ఫిర్యాదు

దువ్వాడ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న దళితులు

ప్రజాశక్తి- ఉక్కునగరం : దళితుల సామాజిక అవసరాల కోసం 87వ వార్డు పాత వడ్లపూడి గ్రామంలో ఉన్న భూమి ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని దువ్వాడ పోలీసులకు కెవిపిఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.సుబ్బన్న మాట్లాడుతూ గ్రామకంఠం పరిధిలోని గెడ్డపోరంబోకు భూమిని చదునుచేసి, 34ఏళ్లుగా అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి, అంబేద్కర్, జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహానేతల జయంతి, వర్ధంతుల నిర్వహణ, దళితుల సామాజిక అవసరాల కోసం నిర్మించిన షెడ్‌లను నిర్మించి, ఆటస్థలంగాను, దళితులఅవసరాలను వాడుకుంటున్నా రన్నారు. సెప్టెంబర్ 5న భూ అక్రమదారులు ప్రొక్లెయినర్‌తో కూల్చేశారని, దీనిపై అదేనెల 16న దువ్వాడ పోలీసులకు దళితులంతా ఫిర్యాదు చేశారన్నారు. మరలా ఈనెల 11న శనివారం ఎవరూ లేని సమయంలో దాట్ల రఘురామరాజు, రామకృష్ణ యాదవ్, ప్రగడ వేణుబాబు, రమణ తదితరుల ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలతోపాటు అక్కడున్న షెడ్‌లను ధ్వంసం చేసి, పూర్తిగా తొలగించారన్నారు.

గతంలో ఫిర్యాదు సమయంలోనే స్పందించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని సుబ్బన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడైనా స్పందించి బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిరుకోటి చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్ కె.అప్పారావు, నడుపూరు నూకరాజు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

నగరాలను బిసి'డి'లో చేర్చడం హర్షణీయం

ప్రజాశక్తి -మధురవాడ : నగరాల కులస్తులను బిసి'డి'లో చేరుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, వైసిప ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు హర్షం వ్యక్తం చేశారు. ఎండాడలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని సిఎం జగన్ చేశారన్నారు. రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఆరు జిల్లాల్లో నగరాలను బిసిలను చేస్తే, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 26 జిల్లాల్లో ఉన్నవారందరినీ బిసి 'డి'లోచేరుస్తూ జిఒ జారీచేశారన్నారు. నగరాల కులస్తులకు ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యతినిస్తున్నారని, విజయవాడ నగర మేయర్, దుర్గగుడి చైర్మన్ వంటి అనేక పదవులు ఇవ్వడం ఇందుక నిదర్శనమన్నారు. సమావేశంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు కోరికాన మోహనరావు, వాండ్రాసి శ్యామల, గుజ్జారి లలిత, నాగోతి పార్వతి, బాయన మినా, రవి రెడ్డి, పెంద్ర అప్పన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు గురువులు

వర్గాలుగా విడిపోయిన నగరాల వైసిపి నేతలు?

పి.ఎ.పాలెం : నగరాలను బిసి'డి'లో చేర్పిస్తూ జిఒ జారీ చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఆరోవార్డు పార్టీకార్యాలయంలో 5,6,7 వార్డుల వైసిపి నగరాల నేతలు సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి స్థానికంగా అందుబాటులో ఉన్న నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాతను ఆహ్వానించలేదు.దీంతో ఆనందించాల్సిన సమయంలో నగరాలు వర్గాలుగా చీలిపోయారని పలువురు అంటున్నారు. దీనిపై చైర్‌పర్సన్ సుజాత వద్ద ప్రస్తావించగా, స్థానికంగా అందుబాటులో ఉన్నప్పటికీ తనను పిలవలేదన్నారు.

సోమవారం జూపార్కు ఓపెన్!

కార్తీకమాసంలో నాలుగు వారాల్లో ఇదే పరిస్థితి

ప్రత్యామ్నాయంగా బుధవారం సెలవు

ప్రజాశక్తి - ఆరిలోవ : కార్తీక మాసాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నెల 13నుంచి వచ్చేనెల 13 వరకు నెలరోజుల పాటు ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల సందర్శకుల కోసం తెరిచి ఉంచనున్నట్లు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా అన్నారు. ప్రతి సోమవారం జూ పార్కుకు సెలవు దినం అయినప్పటికీ, కార్తీకమాసంలో నాలుగు సోమవారాలు జూపార్కు తెరిచి ఉంటుందన్నారు. అయితే ఈ నెల రోజులు పాటు బుధవారం జూపార్కుకు సెలవు దినంగా ఉంటుందని, సందర్శకులు గమనించాలని క్యూరేటర్ సూచించారు.

20న ట్రేడ్ యూనియన్ల సదస్సు

ప్రజాశక్తి -గాజువాక :వామపక్షపార్టీల ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈ నెల 20న గాజువాక లయన్స్ క్లబ్‌లో ఉక్కు ప్రైవేటీకరణ, రైతు, వ్యవసాయ, కార్మికుల సమస్యలపై సదస్సు జరుగుతుందని సిపిఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. శనివారం పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో నియోజక వర్గస్థాయి పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, రైతు, వ్యవసాయ, కార్మికుల సమస్యలపై ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారత్ బచావో ఆందోళన జరుగుతుందన్నారు.

కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఆందోళన జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఏల్లేటి శ్రీనివాస్, జె. రామకృష్ణ, జి.ఆనంద్ , పల్లేటి పోలయ్య, కె. రాజబాబు, తాండ్ర కనకరాజు, అప్పారి విష్ణుమూర్తి, కె. పోతన్న, మాధవరావు, కె.వనజాక్షి, పి.సూర్య పద్మ, సోమేష్ పాల్గొన్నారు.

ఘనంగా తైనాల జన్మదిన వేడుకలు

తైనాల విజయకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నడిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనోక్

ప్రజాశక్తి-సీతమ్మధార : మాజీ ఎమ్మెల్యే, వైసిపి సీనియర్ నేత తైనాల విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు 45వ వార్డు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, వైసిపి నాయకులు పైడి రమణ, పలువురు ఉత్తర నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, తైనాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్

స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న చైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి -తగరపువలస :స్థానిక శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాలకు చెందిన సుమారు వంద మంది విద్యార్థులకు శనివారం కళాశాల చైర్మన్ బి నరసింగరావు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె సతీష్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు

ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి

అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి - పలు చోట్ల జయంతి వేడుకలు

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- అనకాపల్లి

విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, లౌకికవాది మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేశారని, ఆయన రూపొందించిన విద్యా విధానం దేశ అభివృద్ధికి తోడ్పడిందని చెప్పారు. సమైక్యతా వాదైన ఆజాద్ దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారని, మతసామరస్యాన్ని ఆచరించి చూపించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎ.శ్రీనివాసరావు, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా విస్తరణ అధికారి ఎఎస్. ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో..

స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో డాక్టర్ మౌలానా అబుల్ కలం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ మౌలానా అబుల్ కలం ఆజాద్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.సుధీర్ కుమార్, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆజాద్‌కు ఘననివాళి

విశాఖ లీగల్ : భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఈస్ట్ పాయింట్ కాలనీ గాయత్రి విద్యా పరిషత్ ఎంఎల్‌బిటి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ కె.మధురవాణి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళు లర్పించారు.. కార్యక్రమంలో అధ్యాపకులు ఇ.శ్యామల, రామా, మమత, సంస్థ కార్యదర్శి వేదుల శ్రీరామమూర్తి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు క్రీడలు నిర్వహించారు.

పెందుర్తి : స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యాదినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి అంశంపై విద్యార్థులు పిపిటి ప్రదర్శనలు చేశారు. కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ టి.థియోఫిలస్, ప్రిన్సిపల్ ఎస్‌ఇ. ఫ్లోరా, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఎఒ రవిబాబు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ, భారత విద్యా వ్యవస్థ బలోపేతానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎంతో కృషి చేశారన్నారు. తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, సిపిఒ శ్రీనివాసరావు, జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి సిరాజుల్లాహ్, డిఎస్‌ఒ సూర్యప్రకాశరావు, డిపిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మేయర్ గొలగాని హరివెంకటకుమారి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.రవికృష్ణరాజు, అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్ఎస్.వర్మ తదితరులు పాల్గొన్నారు.

రవిని అభినందిస్తున్న డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

ఆసియా పారా క్రీడల విజేతకు సత్కారం

ప్రజాశక్తి- కె.కోటపాడు : చైనాలోని హంగ్జౌలో జరిగిన ఆసియా పారా క్రీడల్లో షాట్‌పుట్ క్రీడా విభాగంలో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించిన మండలంలోని వారాడ శివారు సిరికివానిపాలెం గ్రామానికి చెందిన రొంగలి రవిని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఘనంగా సత్కరించారు. దేశం గర్వించదగ్గ స్థాయిలో పతకం సాధించి స్వగ్రామానికి రవి చేరుకోగా, ముత్యాలనాయుడు వారి గ్రామానికి శనివారం వెళ్ళి ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించారు. స్వగ్రామం పేరును దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన రవిని అభినందించారు. ఆయన వెంట ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

14న వీరునాయుడు ద్వితీయ వర్ధంతి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : కీర్తిశేషులు వెలగా వీరి నాయుడు మాస్టారు ద్వితీయ వర్ధంతి ఈనెల 14వ తేదీన జరుగుతుందని, దానిని జయప్రదం చేయాలని వీరినాయుడు మాస్టారు మెమోరియల్ ఆర్ట్స్ సమాజం వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం వర్ధంతి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మెమోరియల్ ఆర్ట్స్ సమాజం వారు మాట్లాడుతూ 14న సాయంత్రం 7 గంటలకు స్థానిక నందీశ్వర కళా ప్రాంగణం వేదికపై సత్కారాలతో పాటు శర్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం బోరివంక శ్రీకాకుళం వారిచే 'కొత్త పరిమళం' అనే సాంఘిక నాటిక ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, కోనపల్లి రామ్మోహన్రావు, బొడ్డేడ అప్పలనాయుడు, నటులు మల్ల సంజీవరావు, టెక్కలి వీర కొండలరావు, మల్ల కృష్ణ, పెంటకోట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

భాస్కరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న రత్నాకర్

ఘనంగా కొణతాల భాస్కరరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -అనకాపల్లి : జీవీఎంసీ 80వ వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కర్‌రావు జన్మదిన వేడుకలు శనివారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరై భాస్కరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథిగా వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్, దాడి జగన్ ప్రభాకర్, జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు దాడి జైవీర్ హాజరయ్యారు. కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్‌రావు దంపతులను దుస్సాలువతో కప్పి సత్కరించారు. ముందుగా కేక్‌కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా నీలిమ భాస్కరరావు దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఎస్సీ హాస్టల్ భవనానికి మరమ్మతులు

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక గాంధీనగరం ఎస్సీ హాస్టల్‌లో వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ సొంత నిధులతో చేపట్టిన మరమ్మతు పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ గతంలో ఎస్సీ హాస్టల్‌ను తాను సందర్శించిన సమయంలో హాస్టల్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరడం గమనించానని, దీంతో తన సొంత నిధులు వెచ్చించి భవనం శ్లాబ్ ప్లాస్టింగ్‌లు, బాత్‌రూంలకు నీటి సరఫరాకు పైపులైన్లు ఏర్పాటు ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పనులన్నీ ఏదో తూతూ మంత్రంగా కాకుండా పూర్తిస్థాయిలో సుమారు 20 ఏళ్లపాటు ఏ ఇబ్బంది లేకుండా చేయించడం జరిగిందన్నారు. వీటన్నింటినీ వినియోగించుకొని హాస్టల్ చదువుతున్న విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం డీవీఎంసీ సభ్యులు రత్నాకర్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు సభ్యులు రేబాక మధుబాబు, అప్పలరాజు, సబ్ రిజిస్ట్రార్ బండారి వెంకటేశ్వరరావు, పోస్టల్ సూపరింటెండెంట్ వైబీ పలసారావు, బొడ్డపాటి చినరాజారావు, ఆళ్ల ప్రవీణ్, కటారి దేముడు, మొల్లి రమణబాబు, ఇంటి త్రినాథ్, నంబారు రమణ, రేబాక ఇంద్రకుమార్, జి.రమణ, హాస్టల్ వార్డెన్ రామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని పట్టించుకోని వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి - అనకాపల్లి

ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న టిడిపి నేత నాగజగదీష్

కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని వైసీపీ ప్రభుత్వం, జిల్లా మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు పట్టించుకోకుండా సాధికారత యాత్రలలో మునిగిపోయి రైతులకు తీరని అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు మండిపడ్డారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో శనివారం బొజ్జన్న కొండ వద్ద రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ఎండిపోయిన వరి దుబ్బులను చూసి సాగునీరు అందక వర్షాలు పడకపోవడంతో ఈ సంవత్సరం కనీసం రైతాంగానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉందని రైతులు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారని నాగ జగదీష్ తెలియజేశారు. జిల్లాలో శారద నదిపై ఉన్న గ్రోయిన్ మరమ్మతులు చేసి ఉంటే శారదా నది నీరు వృధాగా పోకుండా పంట కాలువల ద్వారా నీరు అందించాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం, జిల్లా మంత్రులు తమ స్వప్రయోజనాలు చూసుకోవడం తప్ప రైతుల గురించి ఆలోచన చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

వారంలో పనితీరు మారకుంటే కఠిన చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ హేమంత్

- పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీ

విచారణ చేస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ హేమంత్

ప్రజాశక్తి-దేవరాపల్లి

దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పని తీరు వారం రోజుల్లో సిబ్బంది పనితీరులో మార్పు రాకపోతే కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్ హెచ్చరించారు. స్థానిక పిహెచ్‌సిని డాక్టర్ హేమంత్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో రికార్డులను క్షుణంగా పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు సుమారు మూడు గంటల పాటు సిబ్బందితో విచారణ చేపట్టారు. అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్యాధికారి, సిబ్బంది సమన్వయ లోపం వల్ల పిహెచ్చిలో కొంత ఒడిదుడుకులు వస్తున్నాయని తెలిపారు. వాటన్నిటిని సరిచేయడం జరుగుతుందన్నారు. ఏ సమస్య ఉన్న పిహెచ్చి నాలుగు గోడల మధ్య ఉండాలి తప్ప బయటికి వెళ్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది ఒకరిపై ఒకరు చెప్పుకోవడం వల్ల పబ్లిక్‌లో కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. ఎన్ని జరిగిన పిహెచ్చికి వచ్చిన రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందాలని ఆదేశించినట్లు చెప్పారు. అనకాపల్లి జిల్లాలో 9 పిహెచ్సిలకు గాను ఏడు పిహెచ్‌సిల నూతన భవన నిర్మాణాలు పూర్తయినట్లు డాక్టర్ హేమంత్ తెలిపారు.

సాగుభూమిలో రోడ్డు నిర్మాణం ఆపాలని ఆందోళన

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : తమ పూర్వీకుల నుండి సాగులో ఉన్న ఉమ్మడి భూమిలో స్థానిక సర్పంచ్ అక్రమంగా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని, ఆ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ మండలంలోని రాజాం గ్రామానికి చెందిన పలువురు ఆ స్థలం వద్ద శనివారం ఆందోళన చేశారు. రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాం రెవెన్యూ పరిధిలో మెట్టపాలెం రోడ్డుకు సమీపంలో కంఠంరెడ్డి కుటుంబీకులు మూడు ఎకరాలకు పైగా వున్న భూమిని వందల సంవత్సరాల నుండి తాము సాగు చేసుకుంటున్నామని, సదర భూముల్లో వచ్చిన ఆదాయాన్ని ఉమ్మడి ఉత్సవాలకు, ఉమ్మడి అవసరాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ భూములకు సమీపంలో రాజాం సర్పంచ్ మరిశా నాని కొంత భూమిని కొనుగోలు చేసి ఆ భూమికి రోడ్డును తమ సాగులోని ఉన్న భూములు మీదుగా శుక్రవారం రాత్రి అక్రమంగా గ్రావెల్ వేసి రోడ్డు నిర్మాణం చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. .ఈ మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసినట్లు కంఠం రెడ్డి సంజీవ్, కంఠం రెడ్డి రాజారావు, కంఠం రెడ్డి గోవింద, మరిశా కృష్ణ వరహాలు నాయుడు, కే చిలకరావు పాల్గొన్నారు.

అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లాలో మందు గుండు సామాగ్రి ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి మురళీకృష్ణ హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అక్రమంగా విక్రయించినా, నిల్వ ఉంచినా డయల్ 100/112కు గాని, స్థానిక పోలీసు స్టేషన్‌లోగాని సమాచారం అందించాలని కోరారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ మందు గుండు సామాగ్రి విక్రయించాలన్నారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్లలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. దీపావళిని జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

డాక్టర్ సూర్యనారాయణ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : ఉమ్మడి విశాఖ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ విశ్రాంత అధికారి డాక్టర్ పిఎస్.సూర్యనారాయణ సేవలు మరువలేనివని, ఈ ప్రాంత వాసుల గుండెల్లో చిరస్థాయిగా ఆయన ఉండిపోతారని పలువురు వక్తలు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సూర్యనారాయణ దశదిన కార్యక్రమంలో భాగంగా మండలంలోని తోటాడ గ్రామంలో ఆయన అభిమానులు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యనారాయణ మునగపాక పీహెచ్సీలో 10 సంవత్సరాల సుదీర్ఘకాలం కాటు వైద్య సేవలు అందించి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, మాజీ ఎంపీపీ కోయిలాడ వెంకట్, గ్రామ పెద్దలు దొడ్డి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు కాండ్రేగుల వెంకటలక్ష్మి, మద్దాల వీరు నాయుడు, వెంకటాపురం సర్పంచ్ నీలకంఠ స్వామి, షేక్ ఇస్మాయిల్, పాల్గొన్నారు.

శ్రమదానంతో తుప్పలు తొలగింపు

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి నుంచి చోడవరం వెళ్లే రోడ్డుకి ఇరువైపులా పెరిగిపోయి ఉన్న తుప్పలను, డొంకలను దేవరాపల్లి పోలీసులు, ఆటో యూనియన్ సభ్యులు సహకారంతో శనివారం శ్రమదానం చేసి తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై డి నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాల్లో అందరూ కలిసి శ్రమదానంతో రోడ్డుకు ఇరువైపులా తుప్పలను తొలగిస్తే రోడ్డుపై జరిగే ప్రమాదాలను కొంత మేరకు నివారించవచ్చునని తెలిపారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి -కశింకోట : కశింకోట హైస్కూల్ ముందు శ్రీగౌరీ పరమేశ్వరులు విగ్రహం ఏర్పాటు శనివారం సాయంత్రం జరిగింది. ముందుగా మెయిన్ రోడ్ మీద ఉరేగింపు నిర్వహించి ప్రతిష్ట చేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వేగి గోపికృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-చోడవరం : ప్రభుత్వం అందించిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ నుండి ఆయన చోడవరం పట్టణంలో ప్రజలను కలుస్తూ సమావేశాలు నిర్వహించారు. ముందుగా ఫైనాన్షియల్ సత్తిరెడ్డి ఇంటి వద్ద స్థానికులతో మాట్లాడి వైసిపి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. పంచాయతీ వార్డు సభ్యులకు జరిగిన సమావేశంలో ప్రజలను కలిసి వారి సమస్యలతో పాటు ప్రభుత్వం ఇస్తున్న పథకాల గురించి వివరించాలని కోరారు. అనంతరం గాండ్ల తెలుకుల సంఘం నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవక సత్యారావు, సత్తిరెడ్డి, ఓరుగంటి నెహ్రూ, జ్యోతుల రమేష్, శంకర్, దేవరపల్లి సత్య, వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకటరావు, బండి శ్రీను, పాల్గొన్నారు.

'భవిష్యత్తు గ్యారెంటీ'పై ప్రచారం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని పాటిదిబ్బ ప్రాంతం రైతుల కల్లాలలో శనివారం టిడిపి నాయకులు బాబు షూరిటి - భవిష్యత్తు గ్యారెంటీ అను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రైతుల పరిస్థితి దయానీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంటకోట విజయ్, దాడి ముసలి నాయుడు, భీమరశెట్టి శ్రీనివాసరావు, నూక నర్సింగరావు, ఆడారి జనార్ధన రావు, దొడ్డి రమేష్ పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం చేయాలి

కశింకోట : టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని, దీనిపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ టిడిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలో తాళ్ళపాలెం శనివారం టిడిపి కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓటర్ల జాబితాలో తప్పులు సరవరణ జరగలేదన్నారు. టిడిపి నాయకులు కాయల మురళి, ఉగ్గిన రమణమూర్తి, కె.రామునాయుడు, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

వైసిపి అరాచకాలపై ప్రచారం చేయాలి

అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటా ప్రచారం చేయాలని టిడిపి మండల నాయకులు చిన్నయ్య నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని హరిపాలెం గ్రామంలో టిడిపి కార్యకర్తలతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాండ్రేగుల సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కె జోగి నాయుడు, కె బాపు నాయుడు, మారిశెట్టి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డస్ట్ అలవెన్స్ కోసం రెండో రోజు నిరసన

నిరసన కార్యక్రమం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని సింహాద్రి ఎన్టీపీసీలో డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ చేసి మూడు నెలలు కావస్తున్నా నేటికీ అమలు చేయలేదని, వెంటనే అమలు చేయాలని కోరుతూ టిఎన్టియుసి, బిఎంఎస్, సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టిపిసి మెయిన్ గేట్ వద్ద రెండవ రోజు శనివారం కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాసవరపు అప్పలనాయుడు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, బిఎంఎస్ నాయకులు బొట్ట రమణ మాట్లాడుతూ ఎన్టిపిసి యాజమాన్యం కార్మిక చట్టాలను కార్మిక హక్కులను హరిస్తుందన్నారు. చేసిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్టిపిసిలో భారీ ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు మృతి చెందితే ఎంత నష్టపరిహారం ఇచ్చారో వెల్లడించకపోవడం దుర్మార్గమన్నారు. గాయపడ్డ ఇద్దరు కార్మికులకు మెరుగైన వైద్యంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని కార్మిక సంఘాల డిమాండ్ చేసిన యాజమాన్యం పెడచెవిన పెట్టిందన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం, కార్మికశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బంగారు బాబు, ఆలీ, నంబారు రమణ, ఎస్ దేముడు, ఎం శ్రీను, పి గోవిందరాజు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

విఓఎల సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఐద్వా నేత వరలక్ష్మి

ప్రజాశక్తి- కశింకోట

ఐకెపి విఓల సమస్యలను పరిష్కరించాలని వెలుగు విఓఎల సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు భవాని, సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకులు డిడి.వరలక్ష్మి డిమాండ్ చేశారు. మండల కేంద్రం కశింకోటలో శనివారం జరిగిన విఓఎల సమావేశంలో వారు మాట్లాడుతూ విఓఎలు విధులు సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ విపరీతమైన వేధింపులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న వారిని కాలపరిమితి పేరుతో తొలగించడం దారుణమన్నారు. వివోఏలకు 18 రకాల యాప్‌లు తీసుకువచ్చి పనిచేయించడం వలన శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, మహిళా, ప్రజా, వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగ, భారతి, ఆదిలక్ష్మి, భాగ్య, సత్య తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రంలోని హోల్ సేల్ కాయగూరలు మార్కెట్ నుండి రైవాడ లెఫ్ట్ డైవర్సన్ లింక్ కెనాల్ వరకు ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే ఇరిగేషన్ స్థలాలను ఆక్రమించి విక్రయాలు జరుగుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దర్జాగా ఇరిగేషన్ స్థలాలు అమ్మకాలు జరుగుతున్నా ఆ శాఖ అధికారులు కళ్ళు అప్పగించుకొని చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. నిన్నటి వరకు గ్రామ కంఠాలు అమ్మకాలకు సిద్ధం చేసిన అధికార పార్టీ నాయకులు, నేడు ఏకంగా రైవాడ డైవర్సన్ కెనాల్ ఇరు పక్కల స్థలాలను భూపందిరం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వాయర్ నిర్మాణం జరిగినప్పుడు చేసిన భూ సేకరణకు నాటి ప్రభుత్వం పరిహారం చెల్లించిందని, కాలువ తవ్వగా మిగిలి ఉన్న స్థలాలు ఇరిగేషన్ డిపార్ట్మెంటు అధీనంలో ఉన్నాయని తెలిపారు. మంత్రి అండతో దేవరాపల్లిలో కొంతమంది ప్రభుత్వ భూములు అమ్మకాలు చేస్తున్నారన్నారు. రాజకీయ ఒత్తిళ్ళకు తలవగ్గకుండా ఆక్రమణలను తొలగించి, ఇరిగేషన్ స్థలాలు రక్షించాలని కోరారు.

మంత్రికి నాయీ బ్రాహ్మణుల సంఘం సన్మానం

ప్రజాశక్తి-చోడవరం : ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును శనివారం తారువాలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అఖిలభారత నాయీ బ్రాహ్మణ ప్రక్షాళన సేవా సమితి రాష్ట్ర చైతన్య యాత్ర చైర్మన్ రాయవరపు నానాజీ ఆధ్వర్యాన సన్మానించారు. నానాజీ పదవిలో నియామకమైన సందర్భంగా ఉపముఖ్యమంత్రిని కలిసినట్లు తెలిపారు. నాయీ బ్రాహ్మణ, డోలు సన్నాయి వాయిద్య కళాకారుల సమస్యలను పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రిని కోరారు. కార్యక్రమంలో తమిరి సురేష్, ప్రసాద్, అప్పారావు, కళ్యాణం పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-రాంబిల్లి : నక్కపల్లి మండలం చిన్న తీయనార్ల గ్రామంలో బాలికపై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఐద్వా రాంబిల్లి మండలం కార్యదర్శి చందక మంగతాయారు డిమాండ్ చేశారు. మహిళలు, చిన్నారుల మీద అత్యాచారాలను ఖండిస్తూ రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం గ్రామంలో ఐద్వా స్థానిక కమిటీలో ఆధ్వర్యాన నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు కె.పార్వతి, ఎస్ వెంకటలక్ష్మి, కే భాగ్యశ్రీ, ఏ దుర్గా, ఎల్ శ్యామల, జే నాగమణి, సిహెచ్ పార్వతి, ఎన్ పుష్ప, ఎస్ వరలక్ష్మి, ఎస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

చంద్రమోహన్ మృతి సినీ రంగానికి తీరని లోటు

ప్రజాశక్తి- అనకాపల్లి : చలనచిత్ర నటుడు చంద్రమోహన్ మృతి సినీ రంగానికి తీరని లోటని టిడిపి సీనియర్ నాయకులు మళ్ల సురేంద్ర శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రమోహన్‌తో ఆయన గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. 20 సంవత్సరాల కిందట అనకాపల్లిలో రావుగోపాలరావు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో సమాజానికి తాను చేస్తున్న సేవకు బదులుగా చంద్రమోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు చెప్పారు. చంద్రమోహన్ మృతికి సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూషణం ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సుమారు 62 ఏళ్ల పాటు సినీ రంగానికి విశేష సేవలను అందించారని కొనియాడారు.

కోతులు పట్టివేత

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి మండలం కొత్తూరు మేజర్ పంచాయితిలో 2 సంవత్సరాలుగా కోతుల బెడద తీవ్ర సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల వినతి మేరకు స్థానిక మండల వైసిపి నాయకులు భీశెట్టి జగన్ ప్రత్యేక శ్రద్ధతో బోనులు ఏర్పాటు చేశారు. రాజమండ్రి నుంచి అగ్గిరాజు బృందంతో సంప్రదించి సుమారు 10 మంది రెండు భారీ బోనులు మూత్రాసి కాలనీలో ఏర్పాటు చేశారు. సుమారు రెండు బోనులో కలిపి 50 కోతులు చిక్కగా మిగతావాటి కోసం మరిన్ని బోనులు పెట్టారు. మొత్తం పంచాయితీలో కోతులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఇపుడు పట్టిన కోతులకు ఎటువంటి హానీ కలగకుండా సురక్షితంగా ఒక మినీ వ్యాన్‌ను ఏర్పాటు చేసి అడవిలోకి తరలిస్తామని జగన్ తెలిపారు.

సుగర్ ఫ్యాక్టరీలో మెటీరియల్ అపహరణ

ప్రజాశక్తి-చోడవరం : గోవాడ చక్కర కర్మాగారంలో శుక్రవారం రాత్రి రూ.1,50,000 విలువ గల గన్ మెటీరియల్ సామాన్లు దొంగలు అపహరించుకుపోయారు. ఫ్యాక్టరీ అన్ సీజన్లో కార్మికులు ఐదు గంటల వరకు పనిచేసి వెళుతూ ఉంటారు. అక్కడి నుండి సెక్యూరిటీ పరిధిలో ఫ్యాక్టరీ ఉంటుంది. సెక్యూరిటీ సిబ్బంది ఉన్న దొంగతనం జరగడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇంటి దొంగల పనై ఉంటుందని కార్మికుల అంటున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ అప్పలనాయుడు శనివారం దర్యాప్తు చేపట్టారు.

వికలాంగులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం : మండలంలో వెంకన్నపాలెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గోవిందు దీపావళి సందర్భంగా వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం వారికి భోజనం వడ్డించి కాసేపు వారితో ముచ్చటించారు. ప్రతి ఒక్కరూ వికలాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారికి అండగా నిలవాలని గోవింద తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వికలాంగులు పాల్గొన్నారు.

తిమ్మరాజుపేటలో నేల వేషాలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా ప్రతిరోజు రాత్రి సమయంలో కోలాటం, నేల వేషాల ప్రదర్శన చేస్తున్నారు. గ్రామ ఉత్సవ కమటీ, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పది రోజులుగా కోలాటాలు, నేల వేషాలు ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి వారి దినచర్యను భార్యాభర్తల మధ్య ఉన్న అనుబంధాలను హాస్యాస్పదంగా వివరిస్తూ చేస్తున్న వేషాలు ఆకట్టుకుంటున్నాయి. మోసయ్యపేట గ్రామంలో గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ నిర్వాహకులు ఎల్లపు వెంకటరావు అప్పలనాయుడు ఆధ్వర్యాన ప్రతిరోజు కోలాటం నిర్వహిస్తున్నారు. హరిపాలెం జగ్గన్నపేట తదితర గ్రామాల్లో గౌరీ పరమేశ్వరుల ప్రతిమలను నెలకొల్పి పూజలు చేస్తున్నారు.

14 నుండి టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చన్న నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో ఈ నెల 14నుంచి టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు చర్యలు తీసుకోవాలని కోరారు. నవంబర్ 14న యలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాల్లోనూ, 15న అనకాపల్లి, మాడుగుల, పెందుర్తి, 16న చోడవరం, నర్సీపట్నం నియోజకవర్గంలో ఈసమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. జనసేన నాయకులను సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించాలని నియోజకవర్గ ఇన్చార్జిలను నాగ జగదీష్ కోరారు.

డయేరియా రోగులకు జెడ్‌పిటిసి పరామర్శ

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడిలో డయేరియాతో బాధపడుతున్న రోగుల ఇళ్లకు జెడ్పిటిసి దొండ రాంబాబు శనివారం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియాతో బాధపడుతున్న రోగులకు తక్షణ చర్యలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కోరారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పలు ప్రాంతాల్లో చెత్తా చెదారం ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సబ్ సెంటర్ సిబ్బందికి సూచించారు. గ్రామంలో పరిస్థితిలపై డిపిఓకు ఫోన్లో సమాచారం తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గొంప అప్పారావు, జర్రిపోతుల రామారావు పాల్గొన్నారు.

కొనసాగిన వైద్య సేవలు

డయేరియా రోగులకు బుచ్చయ్యపేట పిహెచ్సి వైద్యాధికారి వెంకటకృష్ణ ఆధ్వర్యాన రెండో రోజు శనివారం వైద్య సేవలను దిబ్బిడి సబ్ సెంటర్లో చేపట్టారు. పలువురు రోగులకు వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. డయేరియా రోగులకు అన్ని వేళలోనూ సేవలందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్ ఎల్, హెచ్ పి. కామేశ్వరి, ఏఎన్ఎం అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్రాండిక్స్ కంటి వైద్య శిబిరం రద్దు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : దీపావళి పండగ నేపథ్యంలో బ్రాండిక్స్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే కంటి వైద్య శిబిరం ఈ నెల 12న రద్దు చేసినట్లు బ్రాండిక్స్ ఇండియా అప్రల్ సిటీ భారతీయ భాగస్వామి దొరస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని గమనించి ఆదివారం ఎవరూ రావొద్దని సూచించారు. డిసెంబర్ 2, 4 ఆదివారాల్లో కంటి వైద్య శిబిరాలు జరుగుతాయని తెలిపారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -రావికమతం: మండలంలోని కవగుంట గ్రామంలో రామాలయంకు వెళ్ళే వీధి సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ దాసరి సూర్యకుమారి, సచివాలయం కన్వీనర్ దాసరి వరహాలు శంకుస్థాపన ప్రారంభించారు. చినుకు పడితే చాలు రోడ్డు చెరువులను తలపించేవన్నారు.ఈ విషయాన్ని సర్పంచ్ స్థానికసానిక సభ్యులు కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకు వెళ్ళగా తక్షణమే స్పందించి రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు.శాసన సభ్యులు, ఎంపీపీ, జెడ్పీటీసీల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వి.అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ పి.నాయుడు బాబు, ఈశ్వరరావు, శ్రీరామ మూర్తి,. రాజు పాల్గొన్నారు.

సాయం చేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలోని ధర్మవరం అగ్రహారంలో గ్రామంలో గత రాత్రి జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం యాభై కేజీల బియ్యం, నిత్యావసరాలు సరుకులు అందించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేత అప్పలరాజు, దూడ నూకరాజు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్‌లో ముగిసిన రిమ్ జిమ్ వేడుకలు

ప్రజాశక్తి -పాయకరావుపేట:శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో 5 రోజులుగా నిర్వహిస్తున్న రిమ్ జిమ్ 2023 ముగింపు కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాహిత్యం, సంగీతం, ఆటలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ వంటి అనేక అంశాలపై సబ్ జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 29 రకాల పోటీలు నిర్వహించారు. వీర వెంకట సత్యన్నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి సూర్య చంద్ర శేఖర్ ఆజాద్, ఎస్ఐ అప్పలరాజు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా . సూర్య చంద్ర శేఖర్ ఆజాద్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే చదివితే విజయాలు వరిస్తాయన్నారు. ఎస్ఐ అప్పలరాజు మాట్లాడుతూ, పరిపూర్ణమైన ఆరోగ్యం ఆటల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు.ఇంతమంది విద్యార్థులకు ఇన్ని రకాల పోటీలు నిర్వహించడం సాధారణమైన విషయం కాదన్నారు. విద్యాసంస్థల అధినేత సిహెచ్. వి.కె. నరసింహారావు మాట్లాడుతూ, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, అకడమిక్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం వెనకబడిన తరగతుల హాస్టల్లో చదువుతున్నటువంటి 10వ తరగతి విద్యార్థులకు అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అల్లాడ సురేష్ చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గవర్నమెంట్ స్కూల్స్, ప్రభుత్వ హాస్టల్స్‌లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ ఏడాది నర్సీపట్నం టౌన్‌లో బీసీ హాస్టల్‌లోని విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన పిల్లల చదువుకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ డివి.రాజ్యలక్ష్మి, పూడి చక్రవర్తి, విప్పల కాశీ వరప్రసాద్, రామలింగేశ్వరశర్మ, కోన శ్రీనివాస్, జెఎస్.రాజా, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎట్టకేలకు కాలువ నిర్మాణ పనులు

ప్రజాశక్తి- కోటవురట్ల: మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద గడిచిన నాలుగు సంవత్సరాల క్రితం నుండి అసంపూర్తిగా వదిలేసిన కాలువ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం కావడంతో సమీప ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లింగాపురం నుండి వచ్చిన మురుగు నీరు ఇక్కడ నిల్వ ఉండి పోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నేవారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుండి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నారు.

గ్రంథాలయం ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మండలంలోని జోగంపేట జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎడ్యుకేషనల్ టూరులో భాగంగా శనివారం నర్సీపట్నం శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి పి.దమయంతి గ్రంథాలయం ప్రాముఖ్యతను వివరించారు. పుస్తక విభజన, పుస్తకాలు చదవడంతో కలిగే లాభాలు వివరించారు. విజ్ఞానాన్ని పెంచుకునేందుకు లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.


చైర్మన్‌కు వినతి పత్రం ఇస్తున్న యూనియన్ నేతలు

సర్వీసులను క్రమబద్ధీకరించాలని

గ్రామీణ గ్రంథ పాలకుల వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:గ్రామీణ గ్రంథ పాలకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య చైర్మన్ కాకర్ల వెంకట రామిరెడ్డికు వినతిపత్రం అందజేసినట్లు మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రంథాలయ అధికారి, యూనియన్ కన్వీనర్ కే.జనార్ధనరావు స్థానిక విలేకరులకు శనివారం తెలియజేశారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర గ్రామీణ గ్రంథ పాలకుల యూనియన్ అధ్యక్షులు జి.నాగభూషణం ఆధ్వర్యంలో పలువురు గ్రంథ పాలకులు ఆయన్ను కలిసి సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. 1993 నవంబర్ 25వ తేదీకి ముందు నియమితులైన గ్రంథ పాలకుల సర్వీసులను క్రమబద్ధీకరిస్తామని చైర్మన్ వెంకటరామిరెడ్డి తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయనను యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించినట్లు తెలియజేశారు. యూనియన్ నాయకులు కోటేశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎంగా జగనే కావాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి11వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2019 ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ 99 శాతం అమలు చేశారన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్లు భేతిరెడ్డి రత్నం, నాయకులు భేతిరెడ్డి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ:చీడిగుమ్మల సచివాలయం పరిధిలో సిహెచ్.ఎర్రవరం గ్రామపంచాయతీలో శనివారం ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొలుగొండ జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, మండల వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి కోసం మరల జగనే సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పత్తి రమణ, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లబెల్లి శ్రీను, సర్పంచ్ పట్నాల వరలక్ష్మి పాల్గొన్నారు.

ముగ్గురు వ్యక్తుల అరెస్టు

ప్రజాశక్తి -చీడికాడ:కొట్లాట కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ, చీడికాడ మండలం వరహాపురంలో ఈనెల 7న వరహాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎలమంచిలి చిన్నారు కొందరు వ్యక్తులు దాడి చేశారని , బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. వరహాపురం గ్రామానికి చెందిన ఎలమంచిలి అప్పన్న, ఎలమంచిలి అర్జున, ఎలమంచిలి గంగరాజులను అరెస్టు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలి

నర్సీపట్నంలో ప్రచారం చేపడుతున్న నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:విజయవాడలో ఈనెల 15న జరిగే ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని శుక్రవారం నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్సులో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ, విభజన హామీలను అమలు చేయాల్సిన బిజెపి ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్.గౌరి, ఈశ్వరరావు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలోని కొత్తపట్నం, వాడ నరసాపురం, చిన్న కలవలపల్లి, కేజీ పాలెం గ్రామాలలో సిపిఎం మండల కన్వీనర్ జి దేవుడు నాయుడు ఆధ్వర్యాన ప్రజా రక్షణ భేరిపై ప్రచారం నిర్వహించారు. ఈనెల 15న విజయవాడలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ప్రజలు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని శనివారం మండలంలోని అచ్యుతాపురం, మోసయ్యపేట, హరిపాలెం, పూడిమడక, కుమారపురం గ్రామాల్లో సిపిఎం నాయకులు ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో సిపిఎం జెండాలను ఎగరవేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.రాము, కె.రామ సదాశివరావు, బుద్ద రంగారావు, కె సోమ నాయుడు, కాంగ్రెగుల బాబురావు, బొడ్డేడ రామ్‌కుమార్, లక్ష్మి, కాసులమ్మ, ఎస్.సూరిబాబు, మారిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

కె.కోటపాడు : విజయవాడలో జరుగు రక్షణ భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు గండి నాయనబాబు, ఎర్ర దేముడు, గాడి ప్రసాదు తదితరులు మండలంలోని కె.సంతపాలెం గ్రామంలో కరపత్ర ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

మధురవాడ: వివిధ వర్గాల కార్మికులు, శ్రామికులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఈనెల 15న సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజారక్షణభేరి బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మధురవాడ కూడలి వద్ద పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, ప్రజలను కష్టనష్టాల నుంచి కాపాడేందుకు రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు లేవని ఆవేదన వ్యక్తంచేశారు. విభజన చట్టంలో పేర్కొన్న వాగ్దానాలతోపాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయకుండా మోసగించినా ప్రశ్నించే దిక్కు లేదని మండిపడ్డారు. పెట్రోల్, గ్యాస్, నిత్యావసరాల ధరలను తగ్గిస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్లధనాన్ని వెనక్కు రప్పించి, ఒక్కో పేదకుటుంబం ఖాతాలో రూ.15లక్షలు జమచేస్తామని నమ్మబలికిన ప్రధాని మోడీప్రజలను నట్టేట ముంచేసినా వైసిపి, టిడిపి, జనసేన ప్రశ్నించే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో జోన్ కార్యదర్శి డి అప్పలరాజు, నాయకులు ఎ.గురుమూర్తి, సింహాద్రి పైడితల్లి, డి తులసి, గోపి, ఆర్.రవి పాల్గొన్నారు.

పెందుర్తి : ఈనెల 15న విజయవాడలో ప్రజా రక్షణభేరి బహిరంగ సభ విజయవంతం చేయాలని 97వ పరిధి కార్మికనగర్ సమీపంలో భూపోరాటం స్థలాల వద్ద దీపాలతో వినూత్న ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం జోన్ కార్యదర్శి బి.రమణి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, అలాగే పలు సమస్యలపై సిపిఎం ప్రజారక్షణభేరి యాత్ర నిర్వహించిందని, ముగింపుగా నిర్వహించే బహిరంగ సభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వివిధ సమస్యలపై మాట్లాడతారన్నారు కార్యక్రమంలో సిఐటియునాయకులు అప్పలనాయుడు, రజని పాల్గొన్నారు

విశాఖ కలెక్టరేట్ : విజయవాడలో ఈ నెల 15న జరగనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం జగదాంబ జోన్ కమిటీ నాయకులు ఎం.సుబ్బారావు ఆధ్వర్యాన ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.రాజు, మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖరం, డివైఎఫ్ఐ నాయకులు కె.సంతోష్‌కుమార్, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు కె.శశిధర్, హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ రామారావు, ముఠా యూనియన్ నాయకులు తాతారావు పాల్గొన్నారు.

హెటిరో మాటలకు మురిసిపోతే ముప్పే...!

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

నాణ్యతలేని సరుకిచ్చి వ్యాపారి మోసంచేశాడని ఎవరైనా అంటే ... చూసుకొని కొనాలి కదా? కొన్న తరువాత ఏడిస్తే ఎలా? కొన్నప్పుడు సరుకు చూసుకోవాల్సిన బాధ్యత నీకులేదా? అని ఎదురు ప్రశ్నలు వేసే మనుషులను చూస్తుంటాం. ఇక్కడ సరుకు అమ్మినోడిది తప్పా? కొన్నవాడిది తప్పా? అంటే అమ్మినోడు వ్యాపారి కాబట్టి సరుకు ఎలాగైనా వినియోగదారునికి అంటగట్టాలని చూస్తాడు. అందుకని వినియోగదారుడే మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంటుంటే వింటుంటాం. మరి... ప్రజా సమూహానికి హానిచేసే, జీవనోపాధికి నష్టంచేసే ప్రక్రియ కళ్లముందే జరుగుతున్నప్పుడు జనం ఇంకెంత అప్రమత్తంగా ఉండాలి? నష్టపోతున్న, నష్టపోనున్న ప్రజా సమూహం ఐక్యంగా ఆ ప్రక్రియను అడ్డుకొనే మార్గాలు అన్వేషించాలా? వద్దా? ఎవరు ఎవరి కోసం బాధపడాలి? నష్టపోవాలి? ఎన్ని తరాలు మానసిక వేదనతో బతకాలి? సాధారణ జీవితంలో ఒక సరుకు కొన్నప్పుడు వినియోగదారుడు చూసుకొని కొనాలని చెప్పే మనుషులు... హెటిరో డ్రగ్స్ కంపెనీ రాకతో జరిగే నష్టం అనుభవిస్తూనే, అంతకు రెట్టింపు సామర్థ్యం కల్గిన రెండో పైప్‌లైన్ నిర్మాణం చేపడితే వచ్చే నష్టం మరింత ఎక్కువని తెలిసిన తరువాతా ఎందుకు అడ్డుకోవడంలేదు? పొంచివున్న ప్రమాదాన్ని గుర్తించి ఆదిలోనే ఆపుకోవాలన్న ఆలోచన ఎందుకు రావడంలేదు? ఇవీ హెటిరో కాలుష్య ప్రభావిత గ్రామాల్లో సాధారణ ప్రజల నుంచి వ్యక్తమవుతున్న ప్రశ్నలు.

ఈ ప్రశ్నలకు పైప్‌లైన్ పనులను నిలువరించ శక్తి కల్గిన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన నాయకులు ప్రజలకు వివరణ ఇవ్వాలి. రెండో పైప్‌లైన్ పనులకు అనుమతులివ్వొద్దని సుదీర్ఘకాలంగా బాధిత మత్స్యకారులతో కలిసి సిపిఎం పోరాడుతోంది. సముద్రంలో చేపల వేటలేక జీవనోపాధి దెబ్బతిన్న, వేటలేక వలసలు పోతున్న మత్స్యకారుల తరపున ప్రధాన పార్టీలు మాట్లాడకపోవడం అనేక విమర్శలకు తావిస్తోంది. విద్యార్హతలున్న యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడంలేదు? నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి ఎందుకు కల్పించడంలేదన్న ప్రశ్నలకు బదులు, హెటిరో యాజమాన్యం చెప్పిన అబద్ధాలు, అసత్య ప్రచారాలు నమ్మి మౌనం వహించడం స్థానిక ప్రధాన పార్టీల నాయకులకు ఎంతమాత్రమూ మంచిదికాదు. సాటి మనుషులను హెటిరో మాయకు తోటి వారి బతుకులను బలిపెట్టడమే అవుతుంది. ప్రజల బాగోగులు, క్షేమం పట్టని రాజకీయాలతో తక్షణ లబ్ధి పొందవచ్చునేమోగానీ, కాలక్రమంలో రాజకీయ భవిష్యత్తు ఉండదన్న వాస్తవాన్ని ప్రజల తరపున మాట్లాడని నాయకులు గుర్తించి ప్రవర్తిస్తే మంచిది.

'హెటిరో' ఆది నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొంటోంది. దీనికి లాభాపేక్ష తప్ప ప్రజల క్షేమం పట్టడంలేదన్న విమర్శలున్నాయి. రెండో పైప్‌లైన్ నిర్మాణ ప్రతిపాదనలు, పొందిన అనుమతుల సమాచారం ప్రభుత్వ యంత్రాంగం వద్ద లేవంటే అదెంత దూకుడుగా, తన రాజకీయ పలుకుబడిని అడ్డంపెట్టుకొని నిర్మాణ పనులు చేపడుతుందో అర్థంచేసుకోవాలి. ప్రభుత్వ, అటవీశాఖ భూముల్లో ఆ శాఖల అనుమతుల్లేకుండా పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపడుతుందన్న స్థానికుల ఫిర్యాదుపై పనులు నిలుపుదలచేసే కనీస ప్రయత్నం అధికార యంత్రాంగం చేయలేకపోయిందంటే దాని చేతకానితనం బట్టబయలైంది. హెటిరో పైప్‌లైన్ నిర్మాణ విషయంలో రాజయ్యపేట, పరిసర ప్రాంత ప్రజలను, పోరాట నాయకులను బెదిరించిన తీరు, శాంతియుత దీక్షా శిబిరాన్ని పోలీసులు తొలగించిన పద్ధతి జుగుప్సకల్గిస్తోంది. హెటిరో పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడిందని, పర్యావరణ నష్టానికి రూ.6.94 కోట్లు అపరాధరుసుము విధించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) నియమించిన జాయింట్ కమిటీ సిఫార్సు చేసింది. సిఆర్‌జెడ్‌లో డీశాలినేషన్ ప్లాంట్ నిర్మించి నిబంధనలకు పాతరేసింది. హెటిరో చిన్నపాటి హామీలకు మురిసిపోకుండా కాలుష్యం నష్ట నివారణ, ఉపాధి కల్పనకు రాజకీయాలకు అతీతంగా జనం ఐక్యంగా కదలాలి.

దగ్ధమైన ఇల్లు

గ్యాస్ లీకేజీతో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో శుక్రవారం రాత్రి జోగి మంగ ఇంటిలో గ్యాస్ లీకై మంటలు చెల రేగడంతో ఇల్లు దగ్ధమైంది. ధర్మవరం యువకులు హుటాహుటిన అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. యువకులు, అగ్నిమాపక సిబ్బంది కలిపి మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. శనివారం ఘటనా స్థలాన్ని తహసిల్దార్ విజయ్ కుమార్, సిపిఎం నేత అప్పలరాజు పరిశీలించారు. ప్రమాదం గురించి బాధితులను అడిగితెలుకున్నారు. ఇల్లు కట్టుకునేందుకు అప్పుగా తెచ్చిన 2లక్షలు, తులంన్నర బంగారం, 20 తులాలు వెండి, సర్టిఫికెట్లు, కార్డులు దగ్ధం అయ్యాయని బాధితులు తెలిపారు. సిపిఎం నేత అప్పలరాజు సతీమణి లక్ష్మి బాధితుల కుటుంబానికి 2500 ఆర్థిక సహాయం చేశారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయస్థాయి పోటీలకు కావ్య ఎంపిక

ప్రజాశక్తి-యస్.రాయవరం:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుట్‌బాల్ జాతీయ స్థాయికి ఎంపికయినట్లు వ్యాయామోపాధ్యాయుడు కె.శ్రీనువాసరావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల నాలుగు, ఐదు, ఆరు తేదీలలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూర్ హైస్కూలులో జరిగాయన్నారు. అండర్ 17 బాలికల విభాగంలో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థిని కర్రి కావ్య జాతీయ స్థాయిలో ఆడేందుకు అర్హత సాధించిందన్నారు. కావ్యను ప్రధానోపాధ్యాయుడు సత్యన్నారాయణ, వ్యాయామోపాధ్యాయుడు కె శ్రీనువాసరావు అభినందించారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న రాజశేఖర్

కుట్టుశిక్షణ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-గొలుగొండ:శ్రీసత్యసాయి స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం గొలుగొండ మండలం కొంకసింగి భజన మండలి ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జిల్లా స్వయం ఉపాధి శిక్షణ ఇన్‌చార్జ్ రాజశేఖర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఉచిత కొత్త శిక్షణా కేంద్రం 45 రోజుల క్రితం ప్రారంభమై నేటికీ శిక్షణ పూర్తి చేసుకొన్న 15 మంది మహిళలకు ఈ సర్టిఫికెట్స్ అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ లక్ష్మీపురం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ వాసు, మండల ఇన్‌చార్జ్ పిఎస్ఎన్.మూర్తి, కొంకసింగి భజన మండల కన్వీనర్ పి.సత్యనారాయణ, మండల గ్రామ సేవ ఇన్‌చార్జ్ జివి.రమణ జిల్లా యూత్ సహాయ సమన్వయకర్త శివ, జిల్లా విద్యా జ్యోతి, సమన్వయకర్త గాడి శ్రీను, మండల భజన ఇంఛార్జి మంగరాజు పాల్గొన్నారు

జగనన్న ఇళ్ల స్థలాల లే-అవుట్లలో

గ్రావెల్ అక్రమ తవ్వకాలను అరికట్టాలి : సిపిఎం

గ్రావెల్ తవ్వకాల ప్రాంతాలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:జగనన్న ఇళ్ల స్థలాల లేఅవుట్లలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను అరికట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సభ్యులు కె.ఈశ్వరరావులు నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం రెవిన్యూ పరిధిలోని శివాలయం వెనుక మూడో కొండకు అనుకొని పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదలకు ఇచ్చేందుకు సెంటు చొప్పున లేఅవుట్లు వేసి రోడ్లు, కరెంట్ స్తంబాలు వేసిందన్నారు. లేఅవుట్లలో ఉన్న సరిహద్దు రాళ్లను తొలగించి పెద్ద ఎత్తున గ్రావెల్ రవాణాతో గోతులు కనబడ్డాయన్నారు. కరెంట్ స్తంబాలు తవ్వి గ్రావెల్‌ను తరలించడం జరిగిందన్నారు. సుమారు ఎకరా పరిదిలో వందల ట్రాక్టర్లు తవ్వకాలు జరిగితే సదురు విఆర్ఓ పర్యవేక్షణ లేదా అని ప్రశ్నించారు. ఈ అక్రమ తవ్వకాలపై ఉన్నత స్థాయి అధికార్లతో విచారణ జరిపి అక్రమంగా గ్రావెల్ తవ్విన వారి నుండి ఎంత మేరకు తవ్వకం జరిగిందో అంతా వసూలు చేయాలన్నారు. తవ్వకందారులతోనే ఇళ్ల స్థలాలు గోతులు పూడ్పించి పేదలకు స్థలాలు అప్పగించాలని డిమాండ్ చేశారు.

చెక్కతో దివాళి కళారూపం

సూక్ష్మ కళాకారుడు రవి ప్రతిభ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి తన సూక్ష్మ కళతో దీపావళి పర్వదినం పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాడు. చెక్కతో దివాళి చెక్కి, దీపారాధన ప్రమిదలను చెక్కి అద్భుత కళా రూపాన్ని ఆవిష్కరించాడు. రవి పలు పర్వదినాల్లో వీలు చిక్కినప్పుడల్లా చెక్కతో పలు కళాఖండాలు ఆవిష్కరించిన విషయం తెలిసిందే.

భూ సమస్యపై ఘర్షణ

ఒకే కుటుంబంలో తలెత్తిన తగాదా

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం తట్టబంద శివారు బూరుగుపాలెం గ్రామంలో ఒకే కుటుంబంలో తలెత్తిన తగాదా తీవ్ర రూపం దాల్చింది. అత్తా, ఆడపడుచు, కోడళ్ళ మధ్య మొదలైన చిన్న పాటి గొడవ ముదిరి కొట్లాటకు దారి తీయడంతో ఆ ఇంటి కోడలు అత్తా, ఆడపడుచులను శనివారం మరో మారు ఆ ఇంట్లో నుంచి బయటకు గెంటేయడంతో ఆ కుటుంబానికి నిలువ నీడలేని దుస్థితి దాపరించించింది.బాధితులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన నమ్మి దేముడమ్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె జోగా రాజులమ్మతో పాటు మరో కుమార్తె ను గ్రామంలోనే వివాహలు చేసింది. పెద్ద కుమార్తె రాజుల మ్మ కు నలుగురు పిల్లలు కాగా భర్త మద్యం కు అలవాటు పడ్డాడు. దీంతో పెద్ద కుమార్తెను పుట్టింటికి తీసుకు వచ్చి ఇంట్లో పెట్టుకుంది. దేముడమ్మ కుమారుడు నమ్మి అప్పలనాయుడుకు గ్రామానికి చెందిన నాగమణితో వివాహం జరిగింది. అప్పటికే ఆ కుటుంబానికి ఇల్లు లేకపోవడం దేముడమ్మతో పాటు కుమార్తె రాజులమ్మ పేరున ఇందిరమ్మ స్కీమ్ ద్వారా ఇల్లు నిర్మాణం చేసుకున్నారు. అందరూ కలసి జీవనం సాగించారు. పెద్ద కుమార్తె రాజులమ్మ కుమార్తెకు వివాహం కుదిరింది. తమ్ముడుతో తన భర్త పేరున భూమిపై అప్పు ఇప్పించాలని కోరడంతో భూమిని తనఖా పెట్టుకొని నగదు ఇచ్చాడు. అతని భార్య, మామయ్య ప్రోత్సా హంతో తనఖా కాకుండా తమకు తెలియ కుండా విక్రయించి నట్టు రిజిస్ట్రేషన్ చేయించుకొని మోసం చేసాడని,తనకు సంబంధించిన బంగారం కూడా తనఖా పెట్టుకున్నాడని రాజులమ్మ ఆరోపిస్తోంది. కొన్నాళ్ళ కిందట అప్పలనాయుడు మృతి చెందడం తో ఇల్లు తనదని ఇంటి నుంచి అందరూ బయటకు పోవాలని తమపై భౌతిక, శారీరకంగా దాడులు చేస్తూ తమని ఇబ్బందులు పెడుతోందని వృద్ధురాలు దేముడమ్మ, ఆమె కుమార్తె రాజులమ్మ విలపించారు. తమ కష్టం మొత్తం అప్పలనాయుడు కు ఇచ్చామని అతని ఆకస్మిక మరణంతో నిలువ నీడ తో పాటు భూమిని కూడా కోల్పోయమని వారు రోదించారు.భూ సమస్య పై రావికమతం తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టు లో కేసు వేశామని . ఈ భూ సమస్య పై రెడ్ మార్క్ చేసి నట్టు తెలిపిన రెవెన్యూ అధికారులు తమకు తెలియకుండా రెడ్ మార్క్ తొలగించి నమ్మి నాగమణి పేరున ఆన్‌లైన్ చేసారని ఆరోపించారు. పలు మార్లు తమ పై దాడులు చేయడంతో రావికమతం పోలీసులకు పిర్యాదు చేసినా న్యాయం జరగ లేదని విలపించారు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

శంకుస్థాపన చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో హెటిరో డ్రగ్స్ కంపెనీ యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా శనివారం ఆర్ఓ ప్లాంట్ నిర్మాణానికి, గ్రామ దేవత నూకతాత ఆలయ అభివబుద్ధి పనులను కంపెనీ ప్రతినిధులు జీవి సుబ్బారెడ్డి, ఎస్.కుల్లాయిరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసరావు చేతుల మీదుగా పనులను ప్రారం భించారు. ఆర్ఓ ప్లాంట్, ఆలయ అభివృద్ధి పనులు గాను సుమారుగా 40 లక్షల నుండి 50 లక్షల వ్యయంతో ఈ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, సర్పంచ్ తనయుడు పిక్కి కామేశ్వరరావు పాల్గొన్నారు.